# తెలుగుప్రభ

మన భాష.. మన పత్రిక

బుధవారం 12-7-2023

teluguprabha.net -TeluguPrabha @TeluguPrabhaofficial

వైబ్రెంట్ ఎడిషన్ 4pm


## తాతే నాకు స్ఫూర్తి : హిమాన్షు



**తెలుగుప్రభ, జూబ్లీహిల్స్ (జూలై 12)**

ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు, మంత్రి కేటీఆర్ కుమారుడు హిమాన్షు పుట్టిన రోజు సందర్భంగా తల్లితో కలిసి జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ సేవా కార్యక్రమాల నిర్వహణలో తనకు తాతే స్ఫూర్తి అని వెల్లడించారు. అందుకే తాను స్కూల్స్‌ను దత్తత తీసుకొని వాటి మెరుగుపరుస్తున్నానని తెలిపారు. అయితే వ్యాపారంలో స్థిరపడాలనేది తన ఆకాంక్ష అని చెప్పారు. హిమాన్షుకు జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్, తదితరులు స్వాగతం పలికారు.

## లేటెస్ట్ న్యూస్

# నో చాన్స్




### బీజేపీ రాజ్యసభ అభ్యర్థుల జాబితాలో తెలుగు రాష్ట్రాల నేతలకు దక్కని చోటు

**తెలుగుప్రభ, న్యూఢిల్లీ (జూలై 12)**

బీజేపీ రాజ్యసభకు అభ్యర్థుల జాబితాను ప్రకటించింది. అందులో తెలుగు రాష్ట్రాల నుంచి ఏ ఒక్కరి పేరు కూడా లేకపోవడం గమనార్హం. ఈనెల 24వ తేదీన 10 రాజ్యసభ స్థానాలకు ఎన్నికలు జరగనున్నాయి. ఇప్పటికే గుజరాత్ నుంచి రాజ్యసభకు నామినేషన్ వేశారు విదేశాంగశాఖ మంత్రి జైశంకర్. గుజరాత్‌లో మూడు, బెంగాల్‌లో ఆరు, గోవాలో ఓ రాజ్యసభ స్థానానికి ఎన్నికలు జరుగుతాయి. బీజేపీ ఐదు స్థానాల్లో గెలిచే అవకాశం ఉంది. రాజ్యసభ నామినేషన్ల గడువు రేపటితో ముగుస్తుంది. రాజ్యసభకు జరగనున్న ఎన్నికల కోసం బాబుభాయ్ జెసంగ్‌భాయ్ దేశాయ్ (గుజరాత్ నుండి), కేశ్రీవేవ్‌సిన్హ్ జాలా (గుజరాత్ నుండి), అనంత మహారాజ్ (పశ్చిమ బెంగాల్ నుండి) అభ్యర్థులను ప్రకటించింది. అనంత రాయ్ 'మహారాజ్' పశ్చిమ బెంగాల్ నుండి 'గ్రేటర్ కూచ్ బెహార్' ప్రత్యేక రాష్ట్రాన్ని రూపొందించాలని డిమాండ్ చేస్తున్నారు. కొద్ది రోజుల క్రితం హోంమంత్రి అమిత్ షా అస్సాంలో గ్రేటర్ కూచ్‌బెహార్ పీపుల్స్ అసోసియేషన్ నాయకుడు అనంత్ మహరాజ్‌ను కలవడానికి వెళ్లారు. కూచ్‌బెహార్‌లోని రాస్‌మేళా మైదానంలో ప్రధాని నరేంద్ర మోదీ బహిరంగ సభ నిర్వహించగా అనంత్ మహరాజ్ కూడా అక్కడికి చేరుకున్నారు. 10 రాజ్యసభ స్థానాలకు జూలై 24న ఎన్నికలు జరుగుతాయని ఎన్నికల సంఘం జూన్ 27న తెలిపింది. 294 మంది సభ్యుల అసెంబ్లీలో టీఎంసీకి 216 మంది ఎమ్మెల్యేలు ఉన్నారు. ఐదుగురు బీజేపీ ఎమ్మెల్యేల మద్దతును పొందుతున్నారు. వారు పార్టీ మారారు. అధికార పార్టీ అయితే ఇంకా సభకు రాజీనామా చేయలేదు. అసెంబ్లీలో బీజేపీకి 70 మంది బలం ఉంది. అసెంబ్లీలోని లెక్కల ప్రకారం ఈ ఏడు రాజ్యసభ స్థానాల్లో ఆరు స్థానాలు టీఎంసీకి, ఒకటి బీజేపీకి దక్కనున్నాయి.

# ఆరని మంటలు



రైతులకు ఉచిత కరెంట్ ఇవ్వొద్దని టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై దుమారం చెలరేగుతోంది. దీనిపై బీఆర్ఎస్, కాంగ్రెస్ మధ్య వివాదం కొనసాగుతూనే ఉంది.



## ఇద్దరూ ఒక్కటే : శ్రీనివాస్ గౌడ్

**తెలుగుప్రభ, హైదరాబాద్ (జూలై 12)**

గతంలో వ్యవసాయం దండగ అని చంద్రబాబు అన్నాడని.. ఇవాళ రైతులకు ఉచిత కరెంట్ ఎందుకని రేవంత్ రెడ్డి అంటున్నారని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురుశిష్యులు ఇద్దరూ ఒక్కటే అని ఆయన విమర్శించారు. ఆనాడు కరెంట్ అడిగిన రైతులను లాఠీలతో తొక్కిస్తే బాబుకు ఏం గతి పట్టిందో.. ఈనాడు రేవంత్ రెడ్డికి కూడా అదే గతి పడుతుందని జోస్యం చెప్పారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్‌పై రేవంత్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ శ్రేణులు నిరసన తెలిపాయి. ఈ సందర్భంగా తెలంగాణ చౌరస్తాలో నిర్వహించిన ధర్నాలో మంత్రి శ్రీనివాస్ గౌడ్ ధర్నాలో పాల్గొన్నారు.

### రేవంత్ రెడ్డికి నిర్మాత సపోర్ట్

ఉచిత కరెంట్ వ్యాఖ్యలపై మల్లగుల్లాడు పడుతున్న రేవంత్ రెడ్డికి ఓ సినీ నిర్మాత సపోర్ట్ దొరికింది. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డికి బండ్ల గణేష్ మద్దతిస్తున్నాడు. ఉచిత విద్యుత్‌పై రేవంత్ చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ చేస్తున్న ప్రచారాన్ని ట్విట్టర్‌లో తప్పుబట్టాడు. ఉచిత విద్యుత్ ఇచ్చింది కాంగ్రెసేనని చెప్పాడు. రేవంత్ వ్యాఖ్యలను బీఆర్ఎస్ వక్రీకరించిందని, రైతులకు ఉచిత కరెంట్ పథకాన్ని ప్రారంభించిందే కాంగ్రెస్ అని గుర్తు చేశారు. ఉచిత కరెంట్ ఇచ్చేది, ఇవ్వబోయేది కూడా కాంగ్రెస్ అని బుధవారం ట్వీట్ చేశాడు.

### ట్వీట్ల వర్షం..




ట్విట్టర్ ద్వారా కూడా కవిత కాంగ్రెస్ పై విమర్శలు సంధించారు. ఏమని అంటే..

కాంగ్రెస్ నోట..
రైతులకు రెండో ప్రమాద హెచ్చరిక.. !!

కాంగ్రెస్ వస్తే...
నిన్న ధరణి తీసేస్తం అన్నడు.. రాబందు
నేడు 3 గంటల కరెంట్ చాలు
అంటున్నడు..

నాడు వ్యవసాయం దండగ అన్నడు
చంద్రబాబు
నేడు మూడుపూటలు దండగ అంటున్నడు
ఛోటా చంద్రబాబు

మూడు ఎకరాల రైతుకు..
మూడుపూటలా కరెంట్ ఎందుకు
అనడం..
ముమ్మాటికీ సన్న, చిన్నకారు రైతును
అవమానించడమే



## కొత్తింటికి రాహుల్

**తెలుగుప్రభ, న్యూఢిల్లీ (జూలై 12)**

కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ త్వరలో మరో కొత్తింటికి మారబోతున్నట్లు తెలుస్తోంది. దక్షిణ ఢిల్లీలోని నిజాముద్దీన్ ఈస్ట్ బీ2 ప్రాంతంలోని త్రీ బెడ్రూమ్ ఫ్లాట్‌కు షిఫ్ట్ అవ్వాలని యోచిస్తున్నట్లు జాతీయ మీడియాలో వార్తలు వినిపిస్తున్నాయి. మార్చిలో ఎంపీగా తనపై అనర్హత వేటు పడటంతో ఏప్రిల్ 22న రాహుల్ గాంధీ అధికారిక బంగ్లాను ఖాళీ చేశారు. ఇక అప్పటి నుంచి రాహుల్ తన తల్లి సోనియా గాంధీ నివాసంలోనే ఉంటున్నారు. నాటి నుంచి ఇంటి కోసం వెతుకుతున్న రాహుల్.. ఇకపై నిజాముద్దీన్ ఈస్ట్‌లోని ఇంటికి మారాలని నిర్ణయించుకున్నట్లు సమాచారం. రాహుల్ మారబోయే త్రీ బెడ్రూమ్ ఫ్లాట్ ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి షీలా దీక్షిత్ చెందినదిగా తెలిసింది.

# పచ్చని తెలంగాణ



**తెలుగుప్రభ, హైదరాబాద్ (జూలై 12)**



తెలంగాణ పచ్చదనంతో కళకళలాడుతోంది. ఏటా పచ్చదనం పెరుగుతోంది. తాజాగా తెలంగాణలో పచ్చదనం 8 శాతం పెరిగినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. గ్రీన్ బెల్ట్ ప్రెసిడేండ ఎరిక్ చేసిన పోస్టుకు రిప్లైగా మంత్రి ఓ ట్వీట్ చేశారు. దేశంలో ఏ రాష్ట్రం కూడా గ్రీనరీని ఇంతగా పెంచుకోలేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 16 వేల నర్సరీలు ఉన్నట్లు ఆయన వెల్లడించారు.

దేశంలో ఏ రాష్ట్రంలోనూ ఈ స్థాయిలో గ్రీనరీ పెరగలేదని, తెలంగాణలో గ్రీనరీ పెరిగిన శాతం అత్యధికంగా ఉన్నట్లు ఆయన తెలిపారు. తెలంగాణలో పచ్చదనం మూడు శాతం పెరిగినట్లు గ్రీన్ బెల్ట్ అండ్ రోడ్ ఇన్‌స్టిట్యూట్ ప్రెసిడెంట్ ఎరిక్ సోల్‌హెమ్ ఓ ట్వీట్ చేశారు. ఆ ట్వీట్‌లో తెలంగాణ సర్కార్ చేపడుతున్న హరితహారాన్ని ఆయన ప్రశంసించారు. తెలంగాణ తన గ్రీనరీని మూడు శాతం పెంచుకుందని, ఇదో అద్భుతమైన ప్రయత్నమని ఆయన అన్నారు. ఎరిక్ తన ట్వీట్‌లో ఓ వీడియో పోస్టు చేశారు. ఇలాంటి హై క్వాలిటీ ఉన్న మొక్కల్ని నాటడడం వల్లే ఆ గ్రీనర్ పెరిగినట్లు ఎరిక్ తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. ఆరోగ్యకరమైన మొక్కల్ని మళ్లీ ఈ సీజన్‌లోనూ నాటేందుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధంగా ఉన్నట్లు ఎరిక్ తన ట్వీట్‌లో తెలిపారు. గ్రీన్ బెల్ట్ ప్రెసిడెంట్ ఎరిక్ చేసిన ట్వీట్‌కు మంత్రి కేటీఆర్ రిప్లై ఇచ్చారు. మూడు శాతం కాదు, నిజానికి తెలంగాణలో 8 శాతం గ్రీనరీ పెరిగినట్లు మంత్రి కేటీఆర్ తెలిపారు. దేశంలోనే ఇది హయ్యెస్ట్ అని మంత్రి పేర్కొన్నారు. తెలంగాణలో గ్రీన్ కవర్ పెరగడానికి పలు కారణాలను కూడా మంత్రి తెలిపారు. మున్సిపల్, పంచాయతీ రాజ్ చట్టం ప్రకారం గ్రీన్ బడ్జెట్‌ను కేటాయించడం వల్ల గ్రీనరీ శాతం పేర్కొన్నట్లు మంత్రి కేటీఆర్ చెప్పారు.

# నీటిలో దొర్లిన విమానం

### వామ్మో.. అనిపిస్తున్న వీడియో










**తెలుగుప్రభ, న్యూఢిల్లీ (జూలై 12)**

గాల్లో ఎగరాల్సిన విమానం నీటిలోంచి వెళ్లింది. అత్యవసర ల్యాండింగ్ సమయంలో రన్ వేపై నీరు నిలవడంతో అందులోనూ అటూఇటూ ఊగుతూ దొర్లుతూ సాగింది. అదృవశాత్తూ సురక్షితంగా ల్యాండ్ అయింది. సంబంధిత వీడియో సోషల్ మీడియా వైరల్ అయింది.

బెంగళూరులోని హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటేడ విమానాశ్రయంలో ఓ విమానం ప్రమాదానికి గురైంది. హాల్ ఎయిర్ పోర్టు నుంచి బెంగళూరు అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరిన ప్రీమియర్ 1ఏ ఎయిర్ క్రాఫ్ట్ లో సాంకేతిక సమస్య తలెత్తింది. విమానం ముందు వైపునున్న నోస్ ల్యాండింగ్ గేర్ రీట్రాక్ట్ అవలేదు. దీంతో టేకాఫ్ అయిన కొద్దిసేపటికే వెనక్కి తిరిగి వచ్చింది. ఈ క్రమంలో అత్యవసరంగా ల్యాండ అవుతున్న సమయంలో రన్ వేపై ప్రమాదానికి గురైంది. రన్ వేపై నీరు నిలవడంతో.. ఆ నీటిలో అలాగే ముందుకు వెళ్లింది. ఈ క్రమంలో విమానం ఒక్కసారిగా ముందుకు దొర్లింది. అయితే అదృష్టవశాత్తూ విమానం సురక్షితంగా ల్యాండ అయినట్లు డీజీసీఏ వెల్లడించింది. ఆ సమయంలో విమానంలో ఇద్దరు పైలెట్లు మాత్రమే ఉన్నట్లు తెలిపింది. హాల్ ఎయిర్ పోర్టులో విమానం ల్యాండ అవుతున్న దృశ్యాలు ఇలా..

# సుబ్బయ్య హోటల్‌లో భారీ అగ్నిప్రమాదం

### 40 మందిని కాపాడిన రెస్క్యూ టీం

**తెలుగుప్రభ, వనస్థలిపురం (జూలై 12)**




హైదరాబాద్ వనస్థలిపురంలోని సుబ్బయ్యగారి హోటల్‌లో భారీ అగ్ని ప్రమాదం చోటు చేసుకుంది. షార్ట్ సర్క్యూట్ కారణంగా హోటల్‌లో మంటలు చేలరేగినట్లు తెలిసింది. హోటల్ మూడో అంతస్తులో 40 మంది సిబ్బంది చిక్కుకోగా.. పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది వారిని కాపాడారు. మంటల్ని అదుపులోకి తీసుకొచ్చారు. ఇటీవల కాలంలో వరుస అగ్ని ప్రమాదాలు కలకలం సృష్టిస్తున్నాయి. తాజాగా వనస్థలిపురంలోని సుబ్బయ్యగారి హోటల్ రెండో అంతస్తులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. భారీగా ఎగిసి పడిన మంటలతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ప్రమాదం జరిగిన సమయంలో హోటల్‌లో మొత్తం 40 మంది సిబ్బంది ఉన్నారు. వారు మూడో అంతస్తులో చిక్కుకుపోగా.. సమాచారం అందుకున్న హయత్ నగర్ ఫైర్ స్టేషన్ సిబ్బంది, వనస్థలిపురం పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకున్నారు. ఫైర్ ఇంజిన్ల సాయంతో మంటలను అదుపులోకి తీసుకొచ్చే ప్రయత్నం చేశారు. మూడో అంతస్తులో చిక్కుకున్న 40 మందిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చారు. మంటల దాటికి హోటల్‌లోని ఫర్నీచర్ మొత్తం కాలిబూడిదయ్యింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఈ ప్రమాదం చోటు చేసుకున్నట్లు ప్రాథమికంగా పోలీసులు ఓ అంచనాకు వచ్చారు.

## తల్లి వివాహేతర సంబంధం.. కుమారుడు ఆత్మహత్య

**తెలుగుప్రభ, యాదాద్రి (జూలై 12)**

యాదాద్రి భువనగిరి జిల్లాలో విషాదం చోటుచేసుకుంది. తల్లి వేరే వ్యక్తితో గత కొంతకాలంగా వివాహేతర సంబంధం నడుపుతుండటంతో కుమారుడు మనస్తాపానికి గురయ్యాడు. ఈ క్రమంలో పురుగుల మందు ఆత్మహత్య చేసుకున్నాడు. యాదాద్రి భువనగిరి జిల్లాలో దారుణ ఘటన వెలుగులోకి వచ్చింది. తల్లి వేరే వ్యక్తితో వివాహేతర సంబంధం నడుపుతుందనే మనస్తాపంతో కుమారుడు శివ ఆత్మహత్య చేసుకున్నాడు. భువనగిరి మండలం నందనం గ్రామానికి చెందిన ఓ మహిళ.. అదే గ్రామానికి చెందని మరో వ్యక్తితో వివాహేతర సంబంధం పెట్టుకుంది. ఆమె కుమారుడు శివకు ఈ విషయం తెలిసింది. తల్లి అలా వేరే వ్యక్తితో ఉండటాన్ని కొడుకు జీర్ణించుకోలేకపోయాడు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురై పురుగుల మందు తాగాడు. వెంటనే తల్లి గమనించి స్థానికుల సహాయంతో గాంధీ ఆస్పత్రికి తరలించింది. అక్కడ చికిత్స పొందుతూ శివ మరణించాడు. అయితే కొడుకు పురుగుల మందు తాగి చనిపోయాడనే విషయాన్ని తల్లి గోప్యంగా ఉంచింది. కల్లు తాగాడంటూ చుట్టుపక్కల వారిని నమ్మించే ప్రయత్నం చేసింది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపడుతున్నారు. వివాహేతర సంబంధం గురించి కొంతకాలంగా తల్లిని కుమారుడు ప్రశ్నిస్తున్నాడు. దీంతో మనస్తాపంతో పురుగుల మందు తాగిన కొడుకుని వదిలించుకోవాలని తల్లి అనుకుందని స్థానికులు చెబుతున్నారు. అందుకే చికిత్స చేయించడంలో నిర్లక్ష్యం వహించిందనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ముంచెత్తిన వరదలు

### వణుకుతున్న హిమాచల్‌ప్రదేశ్

**తెలుగుప్రభ, న్యూఢిల్లీ (జూలై 12)**

హిమాచల్‌ప్రదేశ్‌లో వచ్చిన వరదలు ఆ రాష్ట్రాన్ని అతలాకుతలం చేశాయి. పర్యాటకులకు ఆహ్లాదాన్ని ఇచ్చే ఆ ప్రదేశం ఇప్పుడు ప్రకృతి ప్రకోపానికి కేంద్రంగా మారింది. తాజా వర్షాలతో బియాస్ నది ఉప్పొంగిపోయింది. ఉగ్రరూపం దాల్చిన ఆ నది ప్రవాహ ధాటికి అన్నీ కొట్టుకు పోయాయి. కులు, మనాలీ మధ్య ఉన్న మూడవ నెంబర్ జాతీయ రహదారి కూడా ఆనవాళ్లు లేకుండాపోయింది. ఆ డబుల్ లేన్ జాతీయ హైవే ఇప్పుడో మట్టి దిబ్బలా తయారైంది. పూర్తిగా ధ్వంసమైన ఆ హైవే వీడియో ఒకటి ఇప్పుడు వైరల్ అవుతోంది. ఇక మండీలో ఉన్న ఓ బ్రిడ్జ్‌పై నుంచి కూడా వరద నీళ్లు ఉప్పొంగిన విషయం తెలిసిందే.